# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు

- జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- నార్కట్‌పల్లి, నకిరేకల్ మండలాల్లో ఎన్నికల ప్రచారం



నకిరేకల్ : చందుపట్లలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్

నార్కట్‌పల్లి, అక్టోబర్ 29 : కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు షురువైతయి..కుర్చీ కోసం కొట్లాడే నాయకులకు ప్రజలను పట్టించుకునేంత సమయం ఉండదని, నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరోసారి ఆశీర్వాదించాలని జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి కోరారు. ఎమ్మెల్యేకు మద్దతుగా మండలంలోనిఅమ్మనబోలు గ్రామంలో ఆదివారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా డప్పు చప్పుళ్లు, కోలాటాలతో మహిళలు ఊరేగింపుగా వెళ్లి కుంకుమ దిద్ది స్వాగతం పలికారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మనబోలు మండలం కావలన్నది ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అని అందులో ప్రతి ఒక్కరికీ భాగస్వామ్యం ఉందని అది కేవలం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. మండల సాధన కోసం జేఏసీ సభ్యులంతా తెలంగాణ సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఊర్లోకి వస్తున్నారని వారి మాటలు నమ్మొద్దన్నారు.ఈ మండల వాసిగా ప్రజల కష్టాలు తెలిసిన వాడిని కనుక కారు గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి ఎమ్మెల్యేగా చిరుమర్తిని గెలిపించాలని జడ్పీ చైర్మన్ కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచ్ బద్దం వరమ్మా రాంరెడ్డి, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి పాల్గొన్నారు.

### అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వాదించండి

నకిరేకల్ : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని త్వరలో జరుగనున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వాదించాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని చందుపట్ల, మండలాపురం, మర్రూర్ గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను, పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలను ఓట్లు అడిగారు. పలు వీధుల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన రైతు బంధు పెంపు, ఆసరా పింఛన్ల పెంపు, రూ.400 లకే గ్యాస్, సౌభాగ్యలక్ష్మి పథకంలో భాగంగా బీపీఎల్ కుటుంబాల మహిళలకు నెలకు రూ.3 వేలు గౌరవ వేతనం పథకాలను ఓటర్లకు వివరిస్తూ గడపగడపకూ తిరిగారు. పార్టీ అధికారంలోకి వస్తే వారికి పెరిగే పెన్షన్ గురించి వివరించారు. కార్యక్రమాల్లో రాష్ట్ర గొర్రెల మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, జడ్పీటీసీ మాద ధనలక్ష్మినగేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గొర్ల సరితావీరయ్య, చందుపట్ల ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీవెంకన్న, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, చింతల సోమన్న, సిలువేరు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, నాయకులు సోమ యాదగిరి, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మండలాపురం సర్పంచ్ గుడుగుంట్ల లక్ష్మమ్మాశంభయ్య, వనం చందర్‌రావు, సైదులు, దామోదర్ పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలులో బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ



'బీసీ ఆత్మగౌరవ భవనాలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్ యాదవ్

## బీఆర్ఎస్ బీసీల ప్రభుత్వం

- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- బీసీ ఆత్మగౌరవ భవనాలు పుస్తకావిష్కరణ

సిటీ బ్యూరో, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) : బీసీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు పర్చారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ రాసిన 'బీసీ ఆత్మగౌరవ భవనాలు' పుస్తకాన్ని ఆదివారం మంత్రి నివాసంలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలు పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్మాణాత్మకంగా కృషి చేస్తూ వస్తుందన్నారు. చేతి వృత్తుల జీవితాలకు భరోసా కల్పించామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా బీసీలకు ఆత్మగౌరవ భవనాలు కట్టించామని తెలిపారు. మత్స్య, నేత, గీత, యాదవ, రజక, నాయీ బ్రాహ్మణ, విశ్వకర్మ, అత్యంత వెనుకబడిన బీసీ వర్గాలను ఆదుకున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. బీసీ జనగణన చేయమంటే పట్టించుకోని బీజేపీ, కాంగ్రెస్‌లు బీసీలకు మేలు చేస్తామని చెప్పడం ఆస్యాస్పదంగా ఉన్నదని తెలిపారు. మొదట కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలని డిమాండ్ చేశారు. రచయిత జూలూరు మాట్లాడుతూ.. బహుజనులకు సాయం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక ఆలోచనలకు ఆచరణ రూపంగా బీసీలు నిలిచి తీరుతారని, కేసీఆర్ ప్రభుత్వానికి వెన్ను దన్నుగా ఉంటారని అన్నారు.

## ఓటు నమోదుకు ఆఖరి ఛాన్స్

చండూరు, అక్టోబర్ 29 : 18 నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదుకు ఈ నెల 31న ఆఖరు తేదీ అని, అర్హులందరూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తాసీల్దార్ రవీందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్త తుది జాబితా నవంబర్ 12,13 ప్రదర్శించనున్నట్లు వివరించారు

## బీఆర్ఎస్‌లో చేరికలు

కట్టంగూర్: మండలంలోని అయిటిపాములలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది నాయకులు, కార్యకర్తలు ఆదివారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి వారు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. కొత్త, పాత అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు సమష్టిగా కృషి చేసి బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీలో చేరిన వారిలో మక్క నర్సింహ, గోలి శ్రీహరి, పోలగోని సైదులు, పసునూరి శంకర్, దొమ్మాటి శ్రీను, బొబ్లి సైదులు, సుధాకర్, కొండ్ర కృష్ణయ్య, రంగయ్య, సతీశ్, శంకరయ్య, గోలి సాయిలు, శ్రీను ఉన్నారు. కార్యక్రమంలో చౌగోని నాగరాజు, బెల్లి సుధాకర్, నరేందర్, గోలి శివ పాల్గొన్నారు.

- నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి పట్టణం లో ని బీసీ కాలనీకి చెందిన 100 మందికి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏదో రకంగా ప్రతీ ఇంటికి లబ్ధి చేకూరుతుందని అట్టి పథకాలను ఇంటింటికీప్రచారం నిర్వహించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని పిలుపునిచ్చారు. పార్టీలో చేరినవారిలో బైరోజు యాదాచారి, సైదాచారి, జాల వెంకన్న, మేడబోయిన సాయి, సతీశ్ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.
- చిట్యాల : చిట్యాల పట్టణానికి చెందిన మైనార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు చిట్యాలలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ చేరిన వారిలో రావుల సుధాకర్‌రెడ్డి, ఎస్కే షరీఫ్, ఎస్కే. ఇస్మాయిల్, ఎండీ.అబ్దుల్, కర్రీ శంకర్, బర్మ శ్రీను, లవత్ కృష్ణ, బాణావత్ సురేశ్, కాంత్రి, జనార్దన్, గడ్డం శ్రీను ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ జమాండ్ల జయమ్మ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



కట్టంగూర్ : కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

## చిరుమర్తికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం జోరుగా ప్రచారం నిర్వహించారు. నకిరేకల్‌లో ఎమ్మెల్యే తనయుడు, చిరుమర్తి ఫౌండేషన్ చైర్మన్ మనోజ్‌కుమార్, కేతేపల్లిలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కట్టంగూర్ మండల పిట్టంపల్లిలో సర్పంచ్ సైదులు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

–నకిరేకల్/ కేతేపల్లి/ కట్టంగూర్



పట్టణంలోని 14వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి కుమారుడు చిరుమర్తి ఫౌండేషన్ చైర్మన్ మనోజ్ కుమార్



కట్టంగూర్: పిట్టంపల్లిలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కేతేపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న మార్కెట్ చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, పార్టీ నాయకులు

## సీఎం కేసీఆర్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



శాలిగౌరారం నుంచి బయల్దేరి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

శాలిగౌరారం, అక్టోబర్ 29: తిరుమలగిరి మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించిన సీఎం కేసీఆర్ సమర శంఖారావం సభకు మండల నుంచి బీఆర్ఎస్ శ్రేణుల భారీగా తరలివెళ్లారు. 24 గ్రామాల నుంచి సుమారు 6వేల మంది కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. జడ్పీటీసీ ఎర్ర రణీలాయాదగిరి, వైస్ ఎంపీపీ కందుల అనిత, చాడ హతీశ్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాస్, మామిడి సర్వయ్య, తాళ్లూరి మురళి, నూక సత్తయ్యయాదవ్, జెర్రిపోతుల చంద్రమౌళి గౌడ్, గంట శంకర్, శేఖర్‌బాబు, కంభాలపెల్లి కృష్ణ, కొత్త శంకర్‌రెడ్డి, కల్లూరి నాగరాజుగౌడ్, కొన్‌రెడ్డి వేణు గోపాల్‌రెడ్డి, దాసరి వెంకన్న, చివుట సైదులు, బట్ట వీరబాబు, చిర్రబోయిన శ్రీనివాస్, భూపతి ఉపేందర్ గౌడ్, సకినాల నర్సయ్య ఉన్నారు.